ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వరంగల్

: fb.com/vaartha Digital

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-9-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 220 పేజీలు: 8+16 వెల: 6.50


ఇజ్రాయెల్‌పై దాడులకు ఇరాన్ సిద్ధం

గుజరాత్ అనామక పార్టీలకు రూ.1700 కోట్ల విరాళాలు

5

# దద్దరిల్లిన అసెంబ్లీ

## తెలంగాణ ఆత్మకు గాయం

కెసిఆర్ క్షమాపణ చెప్పాలి..

తాత మధును డిస్మిస్ చేయాలి



6

అసెంబ్లీలో కంటతడి పెట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## ఎమ్మెల్యేల అరెస్టు.. తోపులాట

కిందపడిపోయిన సబిత, సునీత. జగదీశ్‌రెడ్డి, సంజయ్ తదితరులు



### స్పీకర్ తల్లిని అవమానపరచడంతో రక్తం ఉడుకుతోంది చీకటి మిత్రులను కాపాడేందుకు బిజెపి ప్రయత్నాలు ఆపాలి: సిఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు శాసనసభ సభాపతిని దూషించారని శాసనసభలో దుమారం చెలరేగింది. స్వీయ క్రమశిక్షణ తప్పి చట్టసభల సభ్యులు అందులో పెద్దల సభ నుంచి ప్రాతినిధ్యం వహించేవారు అధికారవ్యస్థ అధిపతిని అమర్యాదకంగా దూషించడం సోమవారం జరిగిన శాసనసభలో అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు బిజెపి, ఎంఐఎం, బిఆర్ఎస్(కడియంశ్రీహరి) సభ్యులు ముక్తకంఠంతో ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "శాసనసభ స్పీకర్‌కు అవమానం జరిగిందటే అది మన అందరికి అవమానం జరిగినట్లుగానే భావిస్తున్నామని రాజకీయ వైరుధ్యాలు పక్కనబెట్టి అందురు ఏకగ్రీవంగా ఖండించాలని కోరారు. తెలంగాణ ఆత్మకు గాయం జరిగిందని,గడ్డం ప్రసాద్ సమస్య కాదని సమాజం సమస్య అని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలు స్వతంత్రం

>>2

### నినాదాలు రాసిన నల్ల దుస్తులతో అనుమతించబోమన్న పోలీసులు

### తన చీరె లాగారంటూ కంటతడిపెట్టిన ఎమ్మెల్యే సునీత

### ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అనుమతించాలని హైకోర్టు ఆదేశం



అసెంబ్లీ వద్ద నల్లచొక్కా విప్పి హరీష్ నిరసన



అవమానం జరిగిందంటూ సబిత, సునీత ఆవేదన

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** అసెంబ్లీ వర్షాకాలం సమావేశాల మొదటి రోజున సోమవారం ఉదయం బిఆర్ఎస్ ఎంఎల్ఎలు ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు రాసిన నల్ల టి షర్టులు, నల్ల దుస్తులతో లోపలికి వెళ్లేందుకు చేసిన ప్రయత్నం తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది. ఉదయం పది గంటలకు అసెంబ్లీ సమావేశాలు మొదలవగా అంతకు ముందుగానే బిఆర్ఎస్ ఎంఎల్ఎలు గన్ పార్క్ వద్ద అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఇదే సమయంలో మహిళా ఎంఎల్ఎలు నల్ల చీరలు ధరించగా హరీష్ రావు, కెటిఆర్ సహా ఇతర సభ్యులు నల్ల

>>2



సోమవారం బిఎసి సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

## సమావేశాలు వారం రోజులు!

### స్పీకర్ అధ్యక్షతన బిఎసి సమావేశం, బహిష్కరించిన బిఆర్ఎస్

### 22ఎపై న్యాయ విచారణ జరిపించాలి: మహేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** వారంపాటు సమావేశాల నిర్వహణకు బీఏసీ నిర్ణయం తీసుకుంది, ఈ మేరకు ఈనెల 11 లేదా 12న సమావేశాలు ముగిసే అవకాశం ఉంది. అయితే సమావేశాల పొడిగింపుపై మరోసారి భేటీ కావాలని బిఏసి నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ(బిఏసి) సోమవారం సాయంత్రం స్పీకర్ ఛాంబర్‌లో జరిగింది. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు బీఏసీ ఆమోదం తెలిపింది. నిషేధి భూములకు సంబంధించి 22ఏపై స్వల్పకాలిక చర్చకు బిఏసి ఆమోదం తెలిపింది. బిఏసి సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన

>>2

నేను స్పీకర్‌ను దూషించలేదు.. నా మాటలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది: ఎమ్మెల్సీ తాత మధు 2

అసెంబ్లీ ఎదుట హంగామా సృష్టించిన ఇద్దరిపై కేసు నమోదు 2

కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి క్షమాపణ చెప్పాలి: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ 6



## అక్టోబరు 7 దాకా 'సర్' పొడిగింపు

### నవంబరు 9న తుది ఓటరు జాబితా ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తితో గడువు పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంటుంది. నవంబర్ 5లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలకు పరిష్కారం పూర్తి చేయాలి. నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

>>2

# దాడికి బాధ్యత సిఎందే

### పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలి

### ఆడబిడ్డల చీరెలు, జుట్టు లాగుతారా?

### ఆగ్రహం వ్యక్తం చేసిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** మహిళా శాసన సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ శాసన సభ్యులపై సోమవారం జరిగిన అక్రమ దాడి, దాష్టికానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డే ముమ్మాటికీ బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా వారి చీరలు లాగడం, గొంతులు పట్టుకోవడం, జుట్టు లాగుతూ దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా శాసన సభ్యులపై పోలీసులు ఇంత దాష్టికంగా వ్యవహరించిన తీరు చూస్తే ఎవరికైనా కన్నీళ్లు వస్తాయని అన్నారు. ఈ దమనకాండకు ముఖ్యమంత్రి హోదాలో, హోంమంత్రి హోదాలో రేవంత్ రెడ్డిదే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయాల్లో పురుషాధిక్యతను దాటుకొని మహిళలు ముందుకు రావాలని మాట్లాడుతుంటే.. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే మహిళా శాసన సభ్యులపై దాడులు చేయిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే తమ మహిళా శాసన సభ్యులు అనేక పదవులు అలంకరించి, వాటికి వన్నెతెచ్చి, రాజకీయాల్లో అజాతశత్రువులుగా నిలిచారని గుర్తుచేశారు. అలాంటి మహిళా నేతలపైనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో పోలీసులు దాష్టికానికి పాల్పడ్డారని ఆరోపించారు. మహిళా శాసన సభ్యులకు జరిగిన అవమానం, దాష్టికాన్ని చూసిన తర్వాత ఎవరైనా కన్నీళ్లు పెట్టుకుంటారని, ఈ దుశ్శాసన పర్వం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి తనకు తెలిసిన అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలను మొదలుపెట్టారని కేటీఆర్ విమర్శించారు. అసలు జరిగిన దాడి, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన అవమానంపై సమాధానం చెప్పకుండా తమ ఎమ్మెల్సీ తాతామధుకు అనని మాటలను ఆపాదించి అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమకు ఉన్న నిరసన తెలిపే హక్కు మేరకు ఉదయం టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తే పోలీసులు అడ్డుకున్నారని కేటీఆర్ చెప్పారు. ఇదే తరహా టీషర్టులు ధరించి, నినాదాలు చేస్తూ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు, రాహుల్‌గాంధీ కూర్చున్నప్పుడు వారిని ఎక్కడా అడ్డుకోలేదని గుర్తుచేశారు. లోక్‌సభలో ఉన్న నిబంధనలే రాష్ట్ర శాసనసభలోనూ ఉంటాయని, కానీ తెలంగాణలో మాత్రం కొత్తగా కొన్ని నిబంధనలు వచ్చినట్టుగా




సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్

>>2



సోమవారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

## స్పీకర్‌పై దుషణలు చాలా దారుణం

### శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు

### బిఆర్ఎస్, బిజెపి దళిత వ్యతిరేక పార్టీలు: మంత్రి అడ్లూరి

### హరీష్, కెటిఆర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి: మంత్రులు జూపల్లి, వివేక్

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** శాసనసభలో 119 మంది సభ్యులకు స్పీకర్ ప్రతిబింబం అలాంటి గౌరవనీయమైన వ్యక్తిని దూషించడం గర్హనీయం చట్టసభలు అవమాన పరచడం జరిగింది దీనిపై మనోవేదనతో మాట్లాడుకొందామని శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై చర్చ జరుగుతున్న సందర్భంగా బిజెపి ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకొొచ్చి సిట్టింగ్ జడ్జితో 22పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యేలు లేకవపోవడంతో బిజెపి వారికి దళితుల బాధలు తెలువవని అన్నారు. ప్రతిపక్షాలకు

>>2

# తాత మధును సస్పెండ్ చేయాలి

### పిసిసి చీఫ్ మహేష్ గౌడ్

### కాంగ్రెస్‌లో వెల్లువెత్తిన ఆగ్రహం




**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో కాంగ్రెస్‌పార్టీ నుంచి పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. గాంధీభవన్‌లో తాతా మధు దిష్టిబొమ్మను దగ్గం చేశారు. అనేక మంది ఖండించారు.టిపిసిసిచీఫ్ మహేష్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దళిత స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.సభ్య సమాజం తలదించుకునేలా ఉన్న ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, శాసన వ్యవస్థ గౌరవానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్ పదవి అత్యంత గౌరవప్రదమైనదని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై కులపరమైన లేదా అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి, శాసన మండలి నిబంధనల ప్రకారం తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ, వ్యక్తిగత అవమానాలు,

>>2



## తాగునీరే మాకు ముఖ్యం

### కేంద్ర జలవనరుల సమీక్షలో ఎపికి తెలిపిన తెలంగాణ

### పోతిరెడ్డిపాడు హెచ్‌ఆర్ ద్వారా ఎపి వాటాకు మించిన నీటిని తరలిస్తోందని ఆరోపణ

### రెండు రాష్ట్రాలు పరస్పరం అభియోగాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** తమకు నాగార్జునసాగర్‌లో తాగునీరు అవసరాలే అత్యంత ముఖ్యమని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగానే శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం వినియోగంపై నిర్ణయాలు తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర జల వనరుల సంఘం సమక్షంలో ఆంధ్రప్రదేశ్‌కు స్పష్టం చేసింది.సోమవారం ఢిల్లీలో జల వివాదాల పై కేంద్ర జల వనరుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగింది. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్‌కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని వెంటనే నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేయగా, తెలంగాణ దానిని తిరస్కరించినట్లు సమాచారం. శ్రీశైలం నుండి నీటిని నాగార్జునసాగర్‌కు తరలించేందుకు తెలంగాణ ఈ విద్యుత్ ఉత్పత్తిని ఒక సాకుగా వాడుకుంటోందని ఆంధ్రప్రదేశ్ ఆరోపించింది.దీనికి బదులుగా, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి నిల్వలు ప్రభావితమైనందున తాము నీటిని చాలా పొదుపుగా వాడుతున్నామని తెలంగాణ స్పష్టం చేసింది. అలాగే, హైదరాబాద్ తాగునీటి అవసరాలకోసం శ్రీశైలం దిగువన

>>2

లండన్‌లో ఉద్యోగాలు, వీసాలతో శఠగోపంకేసులో యూట్యూబర్ నందన అరెస్టు




3

మార్పులను ప్రకటించిన కేంద్రమంత్రి సురేష్ గోపి

గ్యాస్ బుకింగ్‌కు గడువు ఇక 25 రోజులే

5



భారత్ తరహాలోనే అమెరికాలో కూడా 'సర్'!



5

## సమావేశాలు వారం రోజులు!

>> వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం సభ్యులు అహ్మద్ బిన్ బలాలా, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి హాజరయ్యారు. కాగా, 22ఎపై జ్యుడీషియల్ విచారణ చేయాలని బీజేపీ పట్టుపట్టింది, బిఏసి సమావేశంలో 25 అంశాలపై చర్చించాలని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగానే బీఏసీ సమావేశాన్ని బహిష్కరించినట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మహిళా శాసన సభ్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన అనుచిత వైఖరికి, హోంమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి చేయించిన దమనకాండకు నిరసనగానే బీఏసీ సమావేశాన్ని బహిష్కరించామని చెప్పారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పే వరకు ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తుతామని స్పష్టం చేశారు. తమ శాసన సభ్యులపై జరిగిన దాడిపై హైకోర్టును ఆశ్రయించామని కేటీఆర్ తెలిపారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పిందన్నారు.

శాసన సభ్యులను పోలీసులు అడ్డుకునే హక్కు లేదని స్పష్టం చేసిన హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. తమ దళిత ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించిన తీరుపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ అంశాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి, నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ దృష్టికి కూడా తీసుకెళ్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. మహిళా శాసన సభ్యులపై జరిగిన దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు.

## తెలంగాణ ఆత్మకు గాయం

>> వచ్చాక ఇలా ఏ చట్టసభలలో చేయలేదని ఇది తెలంగాణకు చీకటి రోజుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. "నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు ఈనాడు అవమానం జరిగింది. ప్రతిపక్షనేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సభకు వచ్చి బేషర్తుగా క్షమాపణ చెప్పాలని జుగుప్సాకరమైన అభ్యంతర కరమైన పదాలతో స్పీకర్‌ను దూషించిన తాతా మధును డిస్మిస్ చేయాలని" ముఖ్యమంత్రి తీర్మానం ప్రతిపాదించారు. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది సభలో ముఖ్యమంత్రి అయినా, శాసన సభ్యుడు అయిన స్పీకర్ కు సమానమే అలాంటి స్పీకర్ మనసు గాయపడేలా బిఆర్ఎస్ వ్యవహరించిందనీ ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కి జరిగిన ఘటన కాదు దళితులకు గిరిజనులకు అవమానంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. స్పీకర్ పదవి అనేది ఒక అత్యున్నత స్థానం సభాపతిని గౌరవించడం మన సంప్రదాయం అలాంటి స్పీకర్ పై సభ్య సమాజం తల వంచుకునేలా కొంత మంది మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది సభకు జరిగిన అవమానంగా భావించి సభ్యులు దీనిపై చర్చ పెట్టారు ఇది సభ గౌరవానికి సంబంధించిన విషయం అని అన్నారు. భవిష్యత్ తరాలు మన నుంచి నేర్చుకునేలా మన వ్యవహార శైలి ఉండాలనీ అన్నారు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం తెలంగాణకు ఇది ఒక చీకటి రోజు ఇంత అనుచిత భాషతో దూషించడం ఇది క్షమించరాని నేరమనీ చెప్పారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడారు ఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు.. ఇది అందరికీ జరిగిన అవమానం అన్నారు. ప్రతిపక్షనేత క్షమాపణ చెప్పాలని సభా నాయకుడిగా డిమాండ్ చేస్తున్నా అని అన్నారు. కెసిఆర్ కూడా క్షమాపణ చెప్పి ఆ సభ్యుడితో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నా అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడి సభ్యత్వం బర్తరఫ్ చేయాలని కోరుతున్నా అని సభలో రేవంత్‌రెడ్డి స్పీకర్‌కు సంఘీభావం ప్రకటించారు. బిఆర్ఎస్ నేతల అపవాదులను బిజెపి నేతలు ఎందుకు మోస్తున్నారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. స్వతంత్రభారత దేశంలో ఎన్నడూ ఇలాంటి సంఘటన జరగలేదని బిజెపి స్పీకర్‌పై బిఆర్ఎస్ చేసిన అనుచితవ్యాఖ్యలపై చర్చ జరపడానికి సహకరించాలని వెల్‌లోనుంచి వెనక్కి వచ్చి వారివారిస్థానాల్లో కూర్చోవాలని కోరారు. బిజెపి లేవనెత్తిన అంశాలపై కూలంకషంగా చర్చ జరిగాక సభ నిర్ణయం తీసుకుంటుందనీ హామి ఇచ్చారు. చర్చ జరగకుండా నిర్ణయం తీసుకోమనడం వారి చీకటి మిత్రులను కాపాడాలనే ప్రయత్నమే ఆరోపించారు. ఇదే సభలో కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ళు, గనులు, ఖనిజ సంపదపై చర్చ జరిపి నిర్ణయం తీసుకొని సిబిఐ విచారణకు ఇచ్చామని గుర్తుచేశారు. 2006 నుంచి రాజ్యసభ మినహా స్థానిక సంస్థల నుంచి లోక్‌సభవరకు నేను అనేక చట్టసభల్లో ప్రతినిధ్యం వహిస్తున్నానని సభఅధ్యక్షత వహించే ఎవరినైనా గౌరవించుకోవాలని ఆయన సూచించారు. పోలీసులు ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకొంటామని కానీ ఇక్కడ వాళ్ళు అభివృద్ధి సంక్షేమంపై చర్చ జరగకూడదని వచ్చారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## దాడికి బాధ్యత సిఎందే

>> ఉందని ఎద్దేవా చేశారు. స్పీకర్ ఆదేశాల మేరకే మిమ్మల్ని అడ్డుకుంటున్నాం అంటూ పోలీసులు తమను అడ్డుకున్నారని, దాడి చేశారని కేటీఆర్ తెలిపారు. కేవలం 1,000 రోజుల కాంగ్రెస్ పాలనలోని హామీల వైఫల్యాన్ని, పరిపాలనా వైఫల్యాన్ని సభలో ఎండగడతామనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రాకుండా ప్రభుత్వం అడ్డుకున్నదని ఆరోపించారు. ఇందుకోసం పోలీసులతో దాడులు చేయించారని మండిపడ్డారు. ఏది కరెక్టో, ఏది కాదో నిర్ణయించేది పోలీసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి ఒక రూలు.. మాకొక రూలు ఉంటుందా? అని నిలదీశారు. దీనిపై స్పీకర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో స్పీకర్ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వనని గతంలో స్పీకర్ చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ముఖ్యమంత్రి కూడా సభలోని ఇతర సభ్యుల మాదిరిగానే ఒక శాసన సభ్యుడేనని గుర్తించాలన్నారు. సభానాయకుడైనప్పటికీ ఆయనకు ప్రత్యేక అధికారాలు ఏమీ ఉండవనే ప్రాథమిక విషయాన్ని స్పీకర్ గుర్తించాలని సూచించారు. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీయడం, ప్రభుత్వ అవినీతి, అరాచకాలను ప్రశ్నించడం కోసమే ప్రజా ప్రతిపక్షం ఉందని చెప్పారు. ప్రజలు తమకు ప్రతిపక్ష బాధ్యత అప్పగించారని, ఆ బాధ్యతను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని పొగుడుతూ బాకాలు ఊదుకోవచ్చని, అది తమకు అవసరం లేదన్నారు. ప్రజల తరఫున గొంతు వినిపించడం, వారి సమస్యలు, ఆవేదన, బాధను సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడమే తమ బాధ్యత అని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో 1,000 రోజుల వైఫల్య పాలన, 420 గ్యారెంటీలు, హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలన్నదే తమ ఉద్దేశమని కేటీఆర్ తెలిపారు. అందుకే ఇంత దౌర్జన్యంగా, దుర్మార్గంగా, అరాచకంగా ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. మహిళా శాసన సభ్యులపై జరిగిన దాడికి ముమ్మాటికీ రేవంత్‌రెడ్డే కారణమని పునరుద్ఘాటించారు. ఈ దారుణానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

శాసన సభ్యులకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా మహిళలంతా గమనిస్తున్నారని అన్నారు. స్పీకర్ కూడా ప్రియాంకగాంధీకి ఒక రూలు, తమ మహిళా శాసన సభ్యులకు మరో రూలు ఉంటుందా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. మహిళా నేతలపై దాడి చేసి దాని నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్సీ తాతా మధుకు అనని మాటలను ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అయినప్పటికీ స్పీకర్‌కు మనస్తాపం కలిగితే తాను అనని మాటకు కూడా విచారం వ్యక్తం చేశానని చెప్పారు. ఈ అంశంలో ఇక చెప్పాల్సింది ఏమీ లేదన్నారు. అయితే మహిళా శాసన సభ్యులపై దాడి చేయించిన ముఖ్యమంత్రి సభలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన సభ్యులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సభ సాఫీగా నడవాలన్నదే తమ ఉద్దేశమని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలని, నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమను సభలోకి రాకుండా అడ్డుకున్నదని ఆరోపించారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జగదీశ్రెడ్డి, శంభీపూర్ రాజు, డాక్టర్ సంజయ్‌తో పాటు తనను, హరీశ్‌రావును కూడా పోలీసులు గాయపరుస్తూ, ఈడ్చుకుంటూ వెళ్లారని తెలిపారు. రేవంత్‌రెడ్డి దయ్యాలువేదాలు వల్లించినట్టుగా నీతులుచెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

## అక్టోబరు 7 దాకా 'సర్' పొడిగింపు

>> కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఊరటగా భావించాలి. తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) మొదటి నుంచి గందరగోళంగా ఉంది. ఎన్యూమరేషన్ సమయంలోనే అనేక ఇబ్బందులు తలెత్తగా, ప్రస్తుతం నోటీసుల ప్రక్రియ కూడా అలానే సాగుతోంది. బీఎల్‌వోల అవగాహన లోపం, నిరక్ష ్యంల్ల అనేక చోట్ల కనిపిస్తోంది. దీంతో అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ కూడా మందకొడిగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి ఓటర్లకు నోటీసులు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా, క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం, కొన్ని చోట్ల నోటీసులు నేరుగా అందిస్తూ, మరికొన్ని చోట్ల ఫోన్ చేసి నోటీసులు తీసుకెళ్లాలని చెబుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీనికి తోడు ప్రజల్లోను అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్ని చోట్ల భారీగా నోటీసులు జారీ చేసింది. చాలా తక్కువ మంది మాత్రమే హియరింగ్‌కు హాజరవుతున్నారు. తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈఒ జి.ఎస్. చారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.



గౌహతిలోని ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం ఆందోళన చేస్తున్న అసోం ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం నాయకులు, సభ్యులు

## ఎమ్మెల్యేల అరెస్టు.. తోపులాట

>> టీ షర్టులు ధరించారు. టి షర్టుపై ప్రభుత్వ హామీలను ప్రశ్నిస్తూ నినాదాలు రాసివున్నాయి. అందరు ఒక్కసారిగా అసెంబ్లీలోకి వెళ్లేందుకు య త్నించగా అక్కడే వున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. నల్లటి టి షర్టులను ధరించిన వారిని అసెంబ్లీలోకి అనుమతించబోమని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నుంచి తమకు ఆదేశాలు వున్నాయని ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు బిఆర్ఎస్ ఎంఎల్ఎలకు కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. తాము ఎంఎల్ఎలమని అసెంబ్లీ సమావేశాలకు వెళతామని, తమను ఎవరూ అడ్డుకో లేరని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు కూడా బిఆర్ఎస్ ఎంఎల్ఎలను నిలువరించడంతో పాటు నల్ల టీ షర్టులతో లోపలికి అనుమతించబోమని తేల్చిచెప్పడంతో ఒక్కసారిగా



సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు సబిత, సునీత

ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో హరీష్ రావు, వివేకానంద స హా మరో ఇద్దరు ఎంఎల్ఎలు తమ టీ షర్టులను తీసివేసి బనీయన్లతో అసెంబ్లీ లోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని బలవంతం గా అడ్డుకున్నారు. ఈ సమయంలో మహిళా ఎంఎల్ఎలు సునితా లక్ష్మారెడ్డి, సబితా రెడ్డి, కోవ లక్ష్మిలు సైతం తమ సహచర ఎంఎల్ఎలకు స ంఘీబావంగా ముందుకు కదిలారు. పోలీసులు అందరు ఎంఎల్ఎలను బలవంతంగా అడ్డుకోవడంతో తొక్కిసలాట జరిగింది. బిఆర్ఎస్ ఎంఎల్ ఎలను నిలువరించేందుకు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని హరీష్ రావు, వివేకానంద సహా ఇతర ఎంఎల్ఎలను బలవంత ంగా అరెస్టు చేశారు. ఈ సమయలో జగదీష్ రెడ్డి, సంజయ్‌లు కిందపడిపోగా వారికి స్వల్పంగా గాయాలయ్యాయి. సునితా లక్ష్మారెడ్డి, సబి తా రెడ్డిలతో మహిళా పోలీసులు గొడవకు దిగారు. ఈ సమయంలో వారిని కూడా వాహనంలో తరలించారు. కాగా పోలీసులు తన చీర పట్టు కుని లాగారని సునితా లక్ష్మారెడ్డి కంటతడి పెట్టగా తన జుట్టు పట్టుకుని లాగారని సబితా రెడ్డి ఆవేదన చెందారు. తమను కిందపడవేసి తొక్కా రని మహిళా ఎంఎల్ఎలు మీడియాకు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ ఎంఎల్ఎలను గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించగా తొక్కిసలాట లో గాయపడ్డ జగదీష్ రెడ్డి, సంజయ్‌లు నిమ్స్‌లో చికిత్స కోసం చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ మాట్లాడుతూ తా ము శాంతియుతంగా నిరసన తెలిపేందుకు నల్ల టి షర్టులను ధరించి వచ్చామని, అయితే పోలీసులు కావాలని తమను బలవంతంగా అరెస్టు చేయడంతో పాటు అవమానకరంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నల్ల టి షర్టులు ధరించి వెళితే లేని తప్పు తాము అసెంబ్లీకి వస్తే తప్పు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ దమనకాండపై తా ము కడవరకు పోరాడుతామని ఆయన తెలిపారు. హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన అంతా మోసమని, దీనిపై నిజాలు చెప్పేందుకు తాము వాస్తవాలు రాసుకుని టి షర్టులు ధరించి రాగా తమను అన్యాయంగా అడ్డుకున్నారని విమర్శించారు. మహిళా ఎం ఎల్ఎల పట్ల అవమానకరంగా ప్రవర్తించారని ఆయన తెలిపారు. తమతో ఇలా ప్రవర్తించిన పోలీసులను వదలబోమని ఆయన హెచ్చరించారు. పోలీసులు వాస్తవ దృష్టితో వ్యవహరించి విధులు నిర్వహించాలని ఆయన కోరారు.

**తాము ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు... డిసిపి శిల్పవల్లి వెల్లడి**

ఇదిలావుండగా తమతో పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, మహిళా ఎంఎల్ఎల పట్ల అవమానకరంగా వ్యవహరించారని బిఆర్ఎస్ ఎంఎల్ ఎలు చేసిన ఆరోపణలను ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి ఖండించారు. నల్ల టి షర్టులతో వచ్చిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను అరెస్టు చేసిన త రువాత ఆమె మీడియాతో మాట్లాడారు. పోలీసులు తమ విధులను నిర్వహించారని, ఎవరితో తమకు శతృత్వం లేదని ఆమె తెలిపారు. స్పీకర్ ఆదేశాల మేరకు తాము నల్ల టి షర్టులు ధరించిన ఎంఎల్ఎలను అనుమతించలేదని, అయితే వారు తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఆం క్షలను లెక్కచేయకుండా అసెంబ్లీ లోపలికి వెళ్లేందుకు యత్నించడం వల్లే అరెస్టు చేయాల్సి వచ్చిందని డిసిపి తెలిపారు. మహిళా ఎంఎల్ఎల తో తాము అవమానకరంగా ప్రవర్తించలేదని, ఇదంతా అవాస్తమని ఆమె వెల్లడించారు.

**హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్...వివరాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశం**

కాగా అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎంఎల్ఎలను పోలీసులు అడ్డుకోవడం, ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆ పార్టీ నాయకుడు తలసాని శ్రీనివాస యాదవ్ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ ఎంఎల్ఎలను పోలీసులు అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, మహిళా ఎంఎల్ఎలతో అవమానకరంగా ప్రవర్తించారని శ్రీనివాస యాదవ్ ఈ పిటిషన్‌లో తెలిపారు. దీనిపై విచారించిన హై కోర్టు బిఆర్ఎస్ ఎంఎల్ఎలను అసెంబ్లీలోకి వెళ్లేందుకు అనుమతించాలని పోలీసులను ఆదేశించింది.

వారిని అడ్డుకోవద్దని కోరింది. ఇదే సమయ ంలో ఎంఎల్ఎలపై దాడిచేసిన వారిపై, మహిళా ఎంఎల్ఎలతో దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంది. దీనిపై పూర్తి వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని డిజిపి ఆనంద్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## స్పీకర్‌పై దుషణలు చాలా దారుణం

>> దళితవర్గాలు, బిసిలపై గౌరవంలేదని స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండించాలని కోరారు. స్పీకర్‌ను పరుషపదాలతో దూషించడం దేశంలో ఎక్కడ జరగలేదని ఆవేదన చెందారు. రూల్ ప్రొసీజర్, కండక్టాఫ్ బిజినెస్ ఆధారంగా నియమ నిబంధనల ప్రకారం సభ నడుపుతామని బిసిలో సలహా సూచనలు ఇవ్వాలని 22ఎపై ప్రభుత్వం చర్చకు సిద్దంగా ఉందనిఆయన తెలిపారు. సంక్షేమశాఖ మంత్రి అడ్లూరిలక్ష్మన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండు దళిత వ్యతిరేకపార్టీలని అన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే పాల్గొన్నవేదికను వాళ్ళు శుద్దిచేస్తే వీళ్ళు దళిత స్పీకర్‌ను బూతులతో దూషించారని ఆపాదించారు. తాతమధును సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు. రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శాసనసభలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై చర్చ జగకుండా బయటనుంచి బిఆర్ఎస్ ఆడిస్తోందని లోపల బిజెపి ఆడుతోందని విమర్శించారు. బిజెపి మనువాదపార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బాషను బిజెపి ఎండార్స్ చేస్తుందా అని ఆయన సభ్యులను ప్రశ్నించారు. బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడిని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని తిరిగి ఏ చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా చేయాలని కోరారు. స్పీకర్‌ను గౌరవించుకోవాలి ఆయన పట్ల అమర్యాద మాట్లాడటం ప్రజాస్వామ్యంకు తీరని మచ్చ అని అన్నారు. ప్రతిపక్షనేత కూడా సభకు వచ్చి క్షమాపణ చెప్పాలని ఆయన హితవు చెప్పారు. స్పీకర్‌పై వ్యాఖ్యలు ఖండించారు. విప్ వేముల వీరేశం మాట్లాడుతూ కెసిఆర్‌ఫాం హౌజ్ ముందు వేలాది మందితో చావుడప్పుకొట్టించి దళితుల ఆత్మగౌరవం చాటుతామని హెచ్చరించారు.

"అమ్మను, అలిని తిడితే చినబోయి కూసోకు మల్లన్న సింహమై లేవు మల్లన్న" అని గద్దర్ అన్నట్లు దళితులు స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై బిఆర్ఎస్‌ను ఎండగట్టాలని కోరారు. బిఆర్ఎస్ దొంగతన దోడిపి బయటకు వస్తదని చర్చజరగకుండా మిమ్మల్ని అవమాన పరిచారని వేముల వీరేశం అన్నారు. చిక్కుడు వంశీ కృష్ణ మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి, తాతమధులపై చర్యతీసుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ (రెబల్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కెసిఆర్‌కు దళితులపై ప్రేమలేదని ప్రస్తుత డిప్యూటీ సిఎంకు ఆనాడు ప్రతిపక్షహోదా లేకుండా ఉద్దేశ్యపూర్వకంగా చేశారని అరోపించారు. ప్రతిపక్షనేతగా జీతభత్యాలు తీసుకొని ప్రోటోకాల్ అనుభవిస్తూ కెసిఆర్ ఫాంహౌజ్‌లో ఉంటున్నారని దళితుడైన స్పీకర్ ముందు లేచి నిలుచోవండం ఇష్టంలేకనే సభకు రావడంలేది ఆరోపించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కొంత మంది పోలీసులపై విరుచుకుపడటం చొక్కాలు విప్పి ఎగరవేవయడం వీధిరౌడిల్లా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ 2016 నుంచి దళిత వ్యతిరేకంగా బిఆర్ఎస్ పాలనలో జరిగిన సంఘటనలు వివరించారు. భయం భక్తి సంస్కారం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు లేదని మీనమేషాలు లెక్కించడకుండా స్పీకర్‌పై దుర్బాషలాడిన ఆపార్టీనేతలపై వెంటనే చర్యలుతీసుకోవాలని కోరారు. మంత్రి వివేక్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్ యెన్నంశ్రీనివాసరెడ్డి, బీర్ల అయిలయ్య, నాగరాజు, వినోద్‌లు పాయలశంకర్‌లు మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసుతోపాటు భారతీయ న్యాయస్మృతి 196,197 వర్తింపచేయాలని కోరారు.

## మధును సస్పెండ్ చేయాలి

>> కుల వివక్షకు తావులేదన్నారు. ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ఘటనపై స్పందించి, ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలను ఖండించడంతో పాటు దళిత సమాజానికి, స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థ ప్రతిష్టను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. గాంధీ భవన్ వద్ద బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోదగ్ధం చేసిన చేశారు. దళిత స్పీకర్ పై అనుచిన వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిపిసిసి సీనియర్ నాయకులు దేవని సతీష్‌మాదిగా వెయ్యి దప్పులతో కెసిఆర్ ఫాం హౌజ్ ముట్టడిస్తామని దళితులకు అగ్రకుల దొరహంకారానికి జరుగుతున్న యుద్ధం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారప్రతినిధి గౌరుసతీష్ మాట్లాడుతూ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ తక్షణమే స్పందించాలని, ఆయనపై పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని గౌరి సతీష్ డిమాండ్ చేశారు. అవసరమైతే ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, పార్టీ నుంచి కూడా బహిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. మాజీ ఎంఎల్‌ఏ, మాజీ సీఎల్పీ సెక్రటరీఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమెల్సీ తాత మధు చేసిన కామెంట్స్ బాధాకరమన్నారు మాజీ ఎంఎల్‌ఏ, మాజీ సీఎల్పీ సెక్రటరీ కోదండరెడ్డి. దేశ చరిత్రలో ఏ చట్టసభల్లో కూడా ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. వెంటనే తాత మధును శాసన మండలి సభ్యత్వం నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న.. పదేళ్ల కాలంలో ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, ప్రతిపక్షాలకు కూడా కనీసం గౌరవం ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై అప్పటి ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడానికి కూడా నాలాంటి సీనియర్ లీడర్లకు సైతం అవకాశం ఇవ్వ లేదని కోదండరెడ్డి గుర్తుచేశారు. అంతేకాదు గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ ఎంఎల్‌ఏ లుగా ఉన్న సంపత్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

## తాగునీరే మాకు ముఖ్యం

>> ఉన్న నాగార్జునసాగర్ వద్ద నీరు అవసరమని తెలిపింది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందే సాగర్ నీటి అవసరాలు తీర్చడానికి అని, దీని కోసం శ్రీశైలం లో జల విద్యుదుత్పత్తి చేసి నీటిని సాగర్కి పంపించాల్సిన అవసరం ఉందని తెలిపింది. మరోవైపు, శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్స్ వద్ద ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి నీటిని తరలిస్తోందని తెలంగాణ గుర్తు చేసింది .పోతిరెడ్డిపాడు ద్వారా 34 టిఎంసి ల నీటిని తరలించేందుకు అనుమతి ఉండగా, ఆంధ్ర ఇప్పటికే 30 టిఎంసిలను తరలించిందని తెలంగాణ కేంద్రజలసంఘం కి వివరించింది. తరలించిన నీటిలో తాగునీటి అవసరాల కోసం కేటాయించిన పరిమితిని ఎపి ఇప్పటికే దాటిందని, తెలంగాణపై వేలెత్తి చూపే ముందు ఆంధ్రప్రదేశ్ ముందుగా పోతిరెడ్డిపాడు వద్ద అదనంగా నీటిని తరలించడం ఆపాలని సమావేశంలో తెలంగాణ అధికారులు ఎపి అధికారులకు సూచించినట్లు తెలిసింది.

గోదావరి కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టు అంశంపై కూడా ఈ సమావేశంలో కొంత స్పష్టత వచ్చింది; ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికను (బ్లూప్రింట్) తామే రూపొందిస్తామని సిడబ్ల్యుసి తెలంగాణ ఎపి లకు స్పష్టం చేసింది. గోదావరి నీటిని కావేరికి తరలించేందుకు తెలంగాణలోని సమ్మక్క సాగర్ బ్యారేజీని "ఆఫ్‌టేక్ పాయింట్" (నీటిని మళ్లించే కేంద్రం)గా ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే, ఆంధ్రప్రదేశ్ తన పోలవరం ప్రాజెక్టును ఆఫ్‌టేక్ పాయింట్‌గా చేయాలని పట్టుబడుతుండటంతో దీనిపై కొన్ని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

గోదావరి నదిలో నీటి లభ్యతను తిరిగి అంచనా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరగా, తెలంగాణ ఆ ప్రతిపాదనను వ్యతిరేకించింది; అలాగే, ప్రస్తుతం ఉన్న నీటి కేటాయింపులు పంపిణీ ఒప్పందాలే కొనసాగాలని కేంద్ర జల సంఘం కు తెలియజేసింది. దీనిపై స్పందించిన సిడబ్ల్యుసి , తమకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

## నేను స్పీకర్‌ను దూషించలేదు.. నా మాటలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది: ఎమ్మెల్సీ తాత మధు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. మధు చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ అధికార పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో తాతా మధు మాట్లాడుతూ... శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, స్పీకర్ స్థానమంటే తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తనపై కాంగ్రెస్ పార్టీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల, ప్రజాప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, తన ప్యాంటు లాగి గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానని, తీవ్ర అసహనంతో అన్న మాటలను స్పీకర్‌కు ఆపాదిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం, చేతకానితనంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి తప్పుడు ఆరోపణలకు తెరతీసిందని తాతా మధు విమర్శించారు. "పోలీసుల అక్రమాలను ప్రశ్నిస్తే.. దాన్ని స్పీకర్‌ను అవమానించినట్లు చిత్రీకరిస్తూ కాంగ్రెస్ నేతలు శవరాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల డిమాండ్లకు భయపడేది లేదు" అని తేల్చిచెప్పారు.

## అసెంబ్లీ ఎదుట హంగామా సృష్టించిన ఇద్దరిపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం మధ్యాహ్నం తర్వాత పోలీసులపై తిరగబడి హంగామా సృష్టించిన ఇద్దరిపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన హేమచంద్ర, పోలీసు జీపుపై ఎక్కి అద్దాలు ధ్వంసం చేసిన బిజెపి కార్యకర్త గణేష్ ఉన్నారు. వీరిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

**08-09-2026, మంగళవారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**శ్రావణం మాసం, దక్షిణాయణం,**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,**
తి. ద్వాదశి మ.2.44. న. పుష్యమి సా.4.41
వ. తె.4.44 - ఉ.6.14
దు.ఉ.8.22 - ఉ.9.11
2) రా.11.11- రా.12.00
రాహు.ఉ.9.00-ఉ.10.30,
శుభ స. లేదు.

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**వృషభం :** కొత్త మిత్రులతో పరిచయాలు. వస్తు, వస్త్రలాభాలు పొందుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మిథునం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**సింహం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ముఖ్యవ్యవహారాలలో విజయం సాధిస్తారు. స్వల్ప ధనలాభం.

**కన్య :** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. శ్రమకు తగిన ఫలితం పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు ముందుకు సాగవు.

**వృశ్చికం :** ఇంటా బయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. కొత్త మిత్రుల కలిసి విలువైన సమాచారం అందుతుంది.

**ధనుస్సు :** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్యపనులలో విజయం సాధిస్తారు. వాహన సౌఖ్యం.

**మకరం :** పనుల్లో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**మీనం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోరాటం కమ్యూనిస్టులది.. పరిష్కారం కాంగ్రెస్‌ది

## సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో సిఎం రేవంత్‌రెడ్డి

### కేంద్రం, బిజెపి వైఖరిపై తీవ్ర విమర్శలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** కమ్యూనిస్టుల పోరాటాలపై తనకు ఎంతో అభిమానం ఉందని, రైతు కూలీల సమస్యలపై వారు నిరంతరం పోరాడారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన రైతాంగ పోరాట యోధుడు సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అధ్యక్షతన జరిగిన సభలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు లేవనెత్తిన సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పరిష్కారం చూపిందని సీఎం గుర్తుచేశారు. 'దున్నేవాడికే భూమి' సూత్రాన్ని అమలు చేసి, అసైన్డ్ భూము లకు పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. 'పోరాటం కమ్యూనిస్టులది.. ఆ పోరాటానికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీది' అని వివరించారు. వ్యవసాయ రంగంలోని ప్రతీ అంశంపై నిశితమైన అవగాహన కలిగిన వాకింగ్ ఎన్‌సైక్లోపీడియాగా సారంపల్లిని అభివర్ణించారు. భూమి సారం, నీరు, విత్తనం, పెట్టుబడి, గిట్టుబాటు ధర నుంచి మార్కెటింగ్ వరకు రైతుల సమస్యలను లోతుగా విశ్లేషించడంలో ఆయనతో ఎవరూ పోటీ పడలేరని అన్నారు. అలాంటి గొప్ప రైతు నాయకుడిని కోల్పోవడం తెలంగాణ రైతాంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో హోదా, గుర్తింపు కోరుకోకుండా శ్రమజీవుల కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు మల్లారెడ్డి అని సీఎం అన్నారు. వామపక్షాలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన ప్రతిసారీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు స్పందించి చట్టాల రూపంలో పరిష్కారాలు చూపిస్తాయని గుర్తుచేశారు. ఇందులో ప్రధానంగా రైతు కూలీ సంఘాల పోరాట ఫలితంగానే కనీస వేతన చట్టం అమల్లోకి వచ్చింది.దున్నేవాడికే భూమి చెందాలిఖీ అనే నినాదంతో వచ్చిన ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ద్వారా దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు 24.56 లక్షల ఎకరాల భూమి పట్టాలు అందాయన్నారు. నిరుపేదల నీడ కోసం వామపక్షాలు లేవనెత్తిన డిమాండ్లతో ఇందిరమ్మ ఇండ్ల పథకం, కూలీలకు పని కల్పించేలా జాతీయ ఉపాధి హామీ చట్టం వచ్చాయి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు స్వామినాథన్ కమిషన్‌ను నియమించడంతో పాటు కరువు తీర్చేందుకు ఆహార భద్రత చట్టాన్ని తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వలస వెళ్లిన వారి ఓట్లను లోపాల పేరుతో తొలగించే యత్నాలు జరుగుతున్నాయని, ఎస్ఐఆర్ వ్యవహారంలో ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. ఆరు దశాబ్దాల పాటు మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వరకు రైతులు, రైతు కూలీలు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని సర్వం ధారపోసిన మహోన్నత నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి అని అన్నారు. ఈ సభలో రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, సీపీఎం అగ్రనేతలు ప్రకాశ్ కారత్, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, నవీన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సీపీ ఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, టి. జ్యోతి, ఆర్ఎస్పి రాష్ట్ర కార్య దర్శి జానకి రాములు, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోతు రంగారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.వి. చలపతి రావు, ఎస్‌సీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, ఎఐయుసిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి పాల్గొన్నారు. దివంగత నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి సేవలకు తగిన గౌరవం దక్కేలా, రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతానికి ఆయన పేరు పెట్టే అంశంపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.



సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, సిపిఎం అగ్రనేత ప్రకాశ్‌కారత్ తదితరులు

# చికెన్‌కు దగ్గరగా నిమ్మకాయలు

### ఆరు కాయలు రూ.40.. కిలో రూ.250కు చేరిక

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నిమ్మకాయల ధరలు కోడి మాంసానికి దగ్గరవుతున్నాయి. సైజును బట్టి రూ.15 నుండి 20 కి వచ్చే ఆరు కాయలు ఇప్పుడు రూ.40కు పైగా చేరుకున్నాయి. హైదరాబాద్‌లోని రిటైల్ మార్కెట్లలో అయితే నిమ్మకాయల ధరలు కిలోకు రూ.220 నుండి రూ.250 వరకూ ధర పలుకుతూ చికెన్ ధరలకు దగ్గరగా చేరాయి. ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లలో నిమ్మకాయల ధర కిలోకు సుమారు రూ.320 నుండి రూ.340 వరకు ఎక్కువగా ఉండగా, సూపర్‌మార్కెట్లు వాటిని సుమారుగా అమ్ముతున్నాయి. మరోవైపు ఇదే సమయంలో చికెన్ కిలోకు సుమారు రూ.250కి అమ్ముడవుతోంది. దీంతో రిటైల్ మార్కెట్లలో దాని ధర దాదాపు నిమ్మకాయల స్థాయిలోనే ఉంది. నెల రోజుల క్రితం నిమ్మకాయలు కిలోకు రూ.140 నుండి రూ.150 చొప్పున అమ్ముడయ్యేవి. గత పది రోజుల్లో ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. నిమ్మకాయల ధరల పెరుగుదల కొనుగోళ్లపై ప్రభావం చూపిందని చెబుతున్నారు. ఇక సికిందరాబాద్‌లోని మోండా మార్కెట్‌లో నిమ్మకాయలు కిలోకు రూ220 రూ.250 చొప్పున అమ్ముడవుతున్నాయి. టోకు ధరలు కిలోకు రూ.150 నుంచి రూ.180 వరకు ఉండగా, చిల్లర ధరలు కిలోకు రూ.200 నుంచి రూ.250 మధ్య ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి సరఫరా తక్కువగా ఉండటంతో ప్రధానంగా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి నిమ్మ వస్తుండటంతో వాటి ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. ఆయా రాష్ట్రాల్లో గత కొన్ని వారాలుగా నిమ్మకాల ధరలు పెరిగాయని చెప్పారు. దీనికి తోడు రవాణా చార్జిలు వంటివి కూడా ధరలపై ప్రభావం చూపుతున్నాయని వెల్లడిస్తున్నారు.

# కారు దగ్ధం.. ఒకరి మృతి



కార్తిక్ (ఫైల్)

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బౌరంపేటలో సోమవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. రుద్ర కన్‌స్ట్రక్షన్స్ సమీపంలోని ఓపెన్ ఏరియాలో ఓ కారు మంటల్లో కాలిపోతున్నట్లు ఉదయం 7 గంటల సమయంలో పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ ఓ కారు మంటల్లో ఉండగా, అందులో ఓ వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసుల దర్యాప్తులో మృతుడిని కార్తిక్ (40), తండ్రి రాధాకృష్ణగా గుర్తించారు. ఆయన బౌరంపేటలోని ప్రణీత్‌ప్రణవ్ విడోస్‌లో నివాసముంటూ రాంకీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి, మృతికి సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# 6.16 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్‌రవీంద్ర

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** వానాకాలంలో ప్రజలకు రేషన్ సరుకులు అందడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పౌర సరఫరాల శాఖ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టిందని ఇందులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల ద్వారా 6,16,806 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని నేరుగా లబ్దిదారులకు అందజేశామని పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. ఇందులో భాగంగా మూడు నెలల రేషన్ బియ్యాన్ని ముందుగానే పంపిణీ చేసి 95.13 శాతం రికార్డు స్థాయి విజయం సాధించింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల కోటా కింద మొత్తం 6.17 లక్షల మెట్రిక్ టన్నుల పోషకాలున్న సన్న బియ్యాన్ని సెప్టెంబర్ 5వ తేదీ లోపు విజయవంతంగా పంపిణీ చేశారు.ఈ మూడు నెలలకు గాను ప్రభుత్వం మొత్తం 6.48 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించింది. . అన్ని జిల్లాల్లో కలిపి దాదాపు 99.30 లక్షల మంది రేషన్ కార్డుదారులకు ఈ బియ్యం అందాయి. దీనికోసం సుమారు 2.95 కోట్ల సార్లు లావాదేవీలు జరిగాయి. ఆగస్టు 31 నాటికే 94.2 శాతం పంపిణీ పూర్తి కాగా, కేంద్ర ప్రభుత్వం కొన్ని రోజులు గడువు పెంచడంతో ఇది 95.13 శాతానికి చేరుకుంది.ఇంత భారీ స్థాయిలో బియ్యం పంపిణీ ఎక్కడా ఆగకుండా సక్రమంగా జరగడానికి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో బయోమెట్రిక్ విధానాన్ని, ఆన్‌లైన్ పర్యవేక్షణను కట్టుదిట్టం చేశారు. ఈపాస్ మిషన్ల ద్వారా పంపిణీ చేయడంతో.. పల్లెలు, వార్డుల స్థాయిలో బియ్యం ఎక్కడా పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా ప్రజలకు అందాయి.ఇతర పథకాలకు కూడా విజయవంతంగా..కేవలం రేషన్ షాపులే కాకుండా, ఇతర సంక్షేమ పథకాలకు కూడా 2026 ఆగస్టు నెలలో బియ్యాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా సరఫరా చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద 35,371 పాఠశాలల్లోని 27.36 లక్షల మంది విద్యార్థులకు 4,529 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందించారు. 4,389 సంక్షేమ హాస్టళ్లలో ఉన్న 11.72 లక్షల మంది విద్యార్థులకు 13,555 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. అలాగే 35,700 అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా ప్రత్యేకంగా బియ్యాన్ని పంపిణీ చేశారు.వానాకాలంలో రవాణా ఇబ్బందులు వస్తాయని ముందే పసిగట్టి, ప్రజలకు కావాల్సిన బియ్యాన్ని ముందుగానే అందించడం ద్వారా ప్రభుత్వానికి ఉన్న ముందస్తు ప్రణాళిక, ప్రజల ఆహార భద్రత పట్ల ఉన్న శ్రద్ధ స్పష్టంగా కనిపిస్తోంది.

# సన్నాల బోనస్ నమోదుకు

## రెండు రోజుల్లో ముగియనున్న గడువు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సన్న రకం వరి ధాన్యం సాగు చేసిన రైతులు రూ.500 బోనస్‌కు అర్హత సాధించేందుకు గాను వారు తమ పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే గడువు మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఈనెల 10వ తేదీతో గడువు ముగుస్తుండటంతో రైతులు తక్షణమే నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. గడువు తర్వాత నమోదుకు అవకాశం ఉండదని స్పష్టం చేసింది. ప్రభుత్వం సన్న రకం సాగు చేసే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనుండగా, ఇందుకు సంబంధించిన వివరాలను టీఆగ్రిసీడ్స్ వెబ్ పోర్టల్లో నమోదు చేయాలని అధికారులు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశారు. రైతులు తమ ఆధార్, పట్టాదారు పాస్బుక్, విత్తన కొనుగోలు రసీదు వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. రైతులు ఫెర్టిలైజర్ డీలర్ల వద్ద సన్న రకం విత్తనాలు కొనుగోలు చేసి ఉంటే, సంబంధిత డీలర్లే ఆ వివరాలను వ్యవసాయ శాఖ పోర్టల్లో ఆన్‌లైన్ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా డీలర్లు, ఏఈవోలు ఈ నమోదు ప్రక్రియలో బిజీగా ఉన్నారు. ఇక సొంత సన్న రకం విత్తనాలు (పాత లేదా కూడి వడ్లు) వాడిన రైతులు కూడా సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని ఏఈవోలకు ఇవ్వాల్సి ఉంటుంది. తాము ఏ రకం సాగు చేశామో, ఎన్ని ఎకరాల్లో సాగు చేశామో స్వయంగా ప్రకటించుకోవాలి. ఈ పత్రం లేకుంటే బోనస్కు అర్హులు కారని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా బోనస్‌కు అర్హత సాధించాలంటే ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్నాలను మాత్రమే సాగు చేయాల్సి ఉంది.

తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము, జైనథ్:: జిల్లా, ఆదిలాబాద్
టెండరు నోటీసు
నెం.వ్య.మా.క/జైనథ్/టి/21/2026-2027 తేది: 07.09.2026
ఇందుమూలముగా తెలియపరచునదేమనగా, 2026-27సం.నకుగాను వ్యవసాయ మార్కెట్ యార్డు జైనథ్ మరియు బేల సబ్ యార్డు నందు గల ఎలక్ట్రానిక్ వే-బ్రిడ్జిల మరమ్మతులకై (Annual Maintenance) సీల్డ్ టెండర్లను కోరనైనది. అనుభవము వున్న ఆసక్తి గల వారు తేది: 08.09.2026 నుండి తేది: 17.09.2026 లోపు షెడ్యూల్ ఫారములను కార్యాలయము పని దినములలో పొందగలరు, తేది: 18.09.2026 రోజు మధ్యాహ్నం 2.00గం.లకు సీల్డ్ టెండర్లను టెండర్ బాక్స్‌లో వేయగలరు. అదే రోజు అనగా తేది: 18.09.2026 రోజు సాయంత్రము 4.00గం.లకు సీల్డ్ టెండర్లను శ్రీయుత చైర్మన్/పర్సన్-ఇన్-చార్జ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ జైనథ్ గారి సమక్షములో తెరువబడును. ఇతర వివరములకు కార్యాలయ పని దినములలో సంప్రదించగలరు.
సం/-. కార్యదర్శి గ్రేడ్-II, వ్యవసాయ మార్కెట్ కమిటీ, జైనథ్, జిల్లా: ఆదిలాబాద్.
DIPR.NO. 9461-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 07.09.2026

తెలంగాణ ప్రభుత్వం
(వైద్య మరియు ఆరోగ్య శాఖ)
టెండర్ ప్రకటన
ఆర్.సి.నెం. ఎస్1/2956/2026. తేదీ: 03/09/2026
2026-2027 సంవత్సరానికి గాను, టెండర్ ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరాల కాలానికి మహబూబాబాద్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మెడికల్ గ్యాసులు/ఆక్సిజన్ సరఫరా చేయడం కొరకు, ఆమోదించబడిన మెడికల్ ఏజెన్సీల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయం కోసం టెండర్ షరతులతో కూడిన దరఖాస్తును, "సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్" పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించి పొందవచ్చు. ఈ మొత్తం తిరిగి ఇవ్వబడదు. **1. టెండర్ దరఖాస్తు ఫారం ధర:** "సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్" వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ. **10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)** చెల్లించాలి. **2. టెండర్ దరఖాస్తు ఫారాల అమ్మకం:** తేదీ: 10/09/2026 నుండి 21/09/2026 వరకు. ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. మధ్య (అన్ని పని దినాలలో) **3. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ:** 21/09/2026 **4. టెండర్లు తెరచుట:** 23/09/2026.
సం/- సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్
DIPR.No.9437-PP/CL/Advt/1/2026-27, తేదీ: 07.09.2026

# లండన్‌లో ఉద్యోగాలు, వీసాల ఆశతో భారతీయ యువతకు శఠగోపం

## శంషాబాద్ విమానాశ్రయంలో యూట్యూబర్ నందన అరెస్టు

### ఎపిలోని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగింత



పోలీసులు అరెస్టు చేసిన యూట్యూబర్ నందన

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** లండన్ సహా బ్రిటన్‌లోని పలు నగరాలలో మంచి వేతనాలతో కూడిన ఉన్నత ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఇప్పటికే బ్రిటన్‌లో వున్న వారి వీసాలను సుధీర్ఘకాలం పొడిగించే విధంగా చూస్తానని భారతీయ యువతను నమ్మించి వంద కోట్ల రూపాయల కు పైగా వసూలు చేసి బోర్డు తిప్పేసిన లండన్‌కు చెందిన ప్రముఖ యూ ట్యూబర్ ఎన్ఆర్ఐ రమా నందన అలియాస్ నందు, ఊరఫ్ నందూ స్‌ను సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల కు చెందిన వందలాది మంది నిరుద్యోగులను ఆమె మోసం చేసినట్లు ఆరోపణలు వుండగా దీనిపై ఎపిలోని ఎన్టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదయ్యింది. ఈ కేసు దరిమిలా ఆమెపై లుకవుట్ నోటీసు జారీ కాగా ఆమె లండన్ నుంచి ఉదయం శంషాబా ద్ విమానాశ్రయానికి వచ్చింది. హైదరాబాద్‌తో పాటు ఎపిలో కొన్ని రోజులు వుండేందుకు వచ్చిన ఆమెను ఇమిగ్రేషన్ అధికారులు లుకవుట్ నో టీసులు వున్న నేపథ్యంలో వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే తనను ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకోవడంపై నందన తీ వ్ర అభ్యంతరం తెలిపారు. తాను ఎవరిని మోసం చేయలేదని, తనపై లేనిపోని అబాండాలు వేస్తున్నారని ఆమె చెప్పగా దీనిని అధికారులు ప ట్టించుకోలేదు. అనంతరం ఆమెను నిర్బంధించి దీనిపై ఎపిలోని ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడి పోలీసు లు వెంటనే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, నిబంధనలు పూర్తి చేసి నందనను తమవెంట రోడ్డు మార్గంలో ఎపికి తరలించారు. కాగా నందన అరెస్టుపై పోలీసులు మీడియాతో మాట్లాడుతూ ఎపి, తెలంగాణ సహా అనేక రాష్ట్రాలకు చెందిన యువతను బ్రిటన్‌లో ఉద్యోగాల పేరిట మోసం చేసిందని తెలిరు. ఒక్కో నిరుద్యోగి నుంచి 15 లక్షల రూపాయలు మొదలుకొని 20 లక్షల రూపాయల వరకు వసూలు చేసిందని, ఇదే సమయంలో వీసా పొడిగింపు పేరిట 25 లక్షల రూపాయల వరకు తీసుకుందని పోలీసులు తెలిపారు. ఇందుకోసం నందూస్ యూ ట్యూబ్ పే రిట ఓ ఛానల్‌ను తెలివిగా వాడుకుందని వారు తెలిపారు. అయితే ఎవరికీ ఉద్యోగాలు రాకపోవడంతో పాటు వీసా పొడిగింపు కూడా జరగలేద ని వారు తెలిపారు. దీనిపై గట్టిగా నిలదీసిన వారికి లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇచ్చి ఇంతకు మించి ఇచ్చేది లేదని బెదిరించే దని పోలీసులు తెలిపారు. నందనతో పాటు ఆమె భర్త జాగర్లమూడి మధుకర్ కలిసి ఈ గోల్‌మాల్ వ్యాపారాన్ని లండన్ కేంద్రంగా నిర్వహిస్తు న్నారని పోలీసులు తెలిపారు. డెస్టినీ కన్సల్టెన్సీ పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేసి నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన డబ్బులను లండన్‌లోని సంస్థ బ్యాంకు ఖాతాకు మళ్లించే వారని పోలీసులు తెలి పారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో న మోదైన కేసులో ఎ1గా మధుకర్ ఎ2గా నందన, ఎ3గా వీరి అనుచరుడు మోహన్ రావు వున్నాడని పోలీసులు వెల్లడించారు. పోలీసు కేసు నే పథ్యంలో లండన్‌లో వుంటున్న వీరిని భారత్‌కు రమ్మని కోరగా బేఖాతరు చేశారని, ఈ నేపథ్యంలోనే లుక వుట్ నోటీసు జారీ అయ్యిందని పో లీసులు తెలిపారు. లుకవుట్ నోటీసు నేపథ్యంలో నందన లండన్ నుంచి హైదరా బాద్‌కు రాగా అరెస్టు చేయడం జరగిందని వారు వివరించారు . నందన బాధితుల ఫిర్యాదులపై విచారణ సాగుతోందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నందన భర్తతో పాటు వారి అనుచరులు మోహన్ రావు పట్టుబడాల్సి వుందని పోలీసులు వెల్లడించారు.

# అసెంబ్లీ ముట్టడికి బిజెవైఎం నేతల యత్నం..

## అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** భూ వివాదాలకు దారితీసిన 22ఎ తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోరుతూ బిజెవైఎం నేతలు సోమవారం ఉదయం అసెంబ్లీని ముట్టడించేందుకు యత్నించా రు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఉదయం పది గంటలకు మొదలవ గా అంతకు పది నిమిషాల ముందు గా బిఆర్ఎస్ ఎంఎల్ఎలు నల్ల టి షర్టులు ధరించి అసెంబ్లీలోకి వెళ్లేందుకు యత్నించడం, ఈ సందర్భం గా ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో అరగంట పాటు శాసనసభ వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో బిఆర్ఎస్ ఎంఎల్ఎలనందరిని పోలీ సులు అరెస్టు చేసి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఇది ముగిసిన తరువాత కాసేపటికి ఉదయం 11 గంటలకు బిజెవైఎం నేతలు నాలుగు విడతలుగా అసెంబ్లీ క్యాంటీన్ మార్గంలో గల ప్రవేశ ద్వారం గుండా అసెంబ్లీ లోపలికి దూసుకు



పోయేందుకు యత్నించారు, అయితే బి జెవైఎం నేతలు వచ్చిన వారిని వచ్చినట్లే పోలీసులు అరెస్టు చేసి పాతబస్తీలోని డబీర్‌పురా పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బి జెవైఎం నేతలు పోలీసులతో గొడవకు దిగారు. 40 లక్షల మంది విద్యార్థులకు సర్కారు 15 వేల కోట్ల రూపాయలకు పైగా పీజులు చెల్లించలేద`ని ఆ పార్టీ నేతలు విమర్శించారు. విద్యా శాఖ మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణయేనని వారు దుయ్యబట్టారు. ఈ శాఖను సిఎం సొంతం గా చూస్తున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని బిజెవైఎం నేతలు విమర్శించారు. విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని. 22 ఎను రద్దు చేయాలని, సర్కారు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ కారాకారా పబ్ ఘటనపై మూడు కేసులు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), సెప్టెంబరు 7, ప్రభాత వార్త:** జూబ్లీహిల్స్ కారా కారా పబ్‌లో అర్ధరాత్రి రెండు వర్గాల మధ్య ఘర్షణకు సంబంధించి పోలీ సులు మూడు కేసులు నమోదు చేశారు. పబ్‌లో గొడవకు సంబంధించి ఒక కేసు, దాడిచేసి గాయ పరిచిన ఘటనపై మరో కేసు, నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా పబ్ నిర్వహించడంపై మూడో కేసు నమోదైంది. ఈ నెల 6న తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో కారాకారా పబ్‌లో రెండువర్గాలు పరస్పరం అసభ్య పదజాలంతో దూషించుకుంటూ గొడవ పడుతున్నట్లు పబ్ మేనేజర్ హరీశ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పెట్రోలింగ్ సిబ్బంది అక్కడికి చేరుకుని వాగ్వాదానికి దిగిన రెండు వర్గాలను గుర్తించి చెదరగొట్టారు. వాసీం ఖాన్, అఫ్సర్ ఖాన్, సులేమాన్ తదితరులు ఒక వర్గంగా, పవన్, సందీప్ తదితరులు మరో వర్గంగా ఉన్న ట్లు పోలీసులు తెలిపారు. పరిస్థితి మరింత ఉద్రిక్తం కాకుండా ఇరువర్గాలను జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాసీం ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్, సందీప్, మరికొందరిపై మరో కేసు నమోదైంది. సెప్టెంబర్ 6న తెల్లవారుజామున 3 గంటల సమయంలో దసపల్లా హోటల్ పార్కింగ్ ప్రాంతంలో తమ కారును అడ్డగించి పార్కింగ్ కోన్‌లతో ధ్వంసం చేశారని, తనను, అఫ్సర్ ఖాన్‌ను కారులో నుంచి బయటకు లాగి చేతులతో, కోన్‌లతో దాడి చేశారని వాసీం ఖాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడిలో అఫ్సర్ ఖాన్ ముఖానికి రక్తగాయాలతో పాటు తమకు ఇతర శరీర భాగాల్లో గాయాలయ్యాయని, నిందితులు దూషిస్తూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారని తెలిపారు. ఇదిలా ఉండగా, కారాకారా పబ్ నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా నిర్వహించడంపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. పబ్ 8వ అంతస్తులో నిర్వహిస్తున్న ఈ సంస్థ అనుమ తించిన పని వేళలు దాటిన తర్వాత కూడా కొనసాగుతున్నట్లు పోలీసులు తనిఖీల్లో గుర్తిం చారు. దీంతో జనరల్ మేనేజర్ హరీశ్‌తో పాటు పబ్ యజమాని/నిర్వహణ సంస్థపై కేసు నమోదు చేశారు. నిర్ణీత వేళలను ఉల్లంఘించి పబ్‌ను నిర్వహించడం ద్వారా ప్రజాశాంతికి భంగం కలిగే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

# ప్రణాళికా సంఘం వైస్‌చైర్‌పర్సన్‌గా విజయలక్ష్మి బాధ్యతలు

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్‌పర్స న్‌గా, కేబినెట్ మంత్రి హోదాతో గద్వాల విజయలక్ష్మి శ్రీ సోమ వారం ప్రజాభవన్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. సోమవారం ప్రజా భవన్ కు విచ్చేసిన గద్వాల విజయలక్ష్మి శ్రీకి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఫైల్ పై విజయలక్ష్మి శ్రీ సంతకం చేశారు. అనంతరం సీఎం ప్రజావాణి హాల్ ను పరిశీలించారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును ఆమె విశ్లేషించారు. ఈ సందర్భంగా గద్వాల విజయలక్ష్మి శ్రీ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కానీ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ పదవికి ఇప్పటి వరకు ఒక మహిళకు అవకాశం లభించలేదని, తొలిసారిగా ఒక మహిళకు ఈ బాధ్యత అప్పగించడం చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. ఈ అవకాశం నాకు వ్యక్తిగతంగా వచ్చిన గౌరవంగా మాత్రమే చూడటం లేదు. రాష్ట్రంలోని మహిళలకు, ముఖ్యంగా బీసీ మహిళలకు లభించిన గుర్తింపుగా, ప్రోత్సాహంగా భావిస్తున్నాను. పరిపాలనలోనూ నిర్ణయాలు తీసుకునే స్థాయిలోనూ మహిళలకు మరిన్ని అవకాశాలు రావా లనే బలమైన సందేశాన్ని ఈ నియామకం ఇస్తోంది అని తెలిపారు. రాష్ట్రంలో మూడు కీలకమైన పదవుల్లో మహిళలకు, ముఖ్యంగా బీసీ మహి ళలకు అవకాశం కల్పించడం మహిళా సాధికారతకు, సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. ఈ పదవిని గౌరవంగా కాకుండా బాధ్యతగా భావిం చి ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తానని వివరించారు. విజయలక్ష్మి శ్రీ పదవీ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కే కేశవరావు, వి. హనుమంతరావు, మహ్మద్ అలీ షబ్బీర్, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, డాక్టర్ రోహిన్ రెడ్డి, మధుయాస్కిగౌడ్, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, పీ. అనిల్‌కుమార్ యాదవ్, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్స్ ఈరవత్రి అనిల్, మెట్టు సాయికుమార్ ప్రభృతులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్‌పర్స న్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న గద్వాల విజయలక్ష్మి.

### ఉపరితల ఆవర్తన ప్రభావం

# రెండురోజులపాటు రాష్ట్రంలో వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో వాతావరణ పరిస్థితులు ఎప్పుడు వర్షం పడుతుందో, ఎప్పుడు ఎండ వస్తుందో అర్థం కాని విధంగా ఉంది. ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ వర్షాల విషయంలో కీలక హెచ్చరిక చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా మధ్యాహ్నం తర్వాత వాతావరణం అకస్మాత్తుగా మారి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, భువనగిరి, మెదక్, సిద్దిపేట, జనగామ, కామారెడ్డి, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. వర్షాల సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. పరిస్థితులను బట్టి కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మరికొన్నింటికి ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ నెల 8 రాత్రి నుంచి 9వ తేదీ తెల్లవారుజాము వరకు కూడా వర్షాల ప్రభావం కొనసాగే అవకాశం ఉంది. నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నారాయణపేట, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో రేపు, ఎల్లుండి రాత్రి నుంచి ఉదయం వరకు ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా పిడుగులు పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వ్యవసాయ పనులు చేపట్టాలని సూచించారు.

# గ్యాస్‌కు స్మార్ట్ పిఎన్జీ మీటర్ల ఏర్పాటు

## సహజవాయు, ఎనర్జీ ఎఫిషియెన్సీ మధ్య ఒప్పందం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** స్మార్ట్ డొమెస్టిక్ పైప్డ్ నేచరల్ గ్యాస్ (పిఎన్జీ) మీటర్లను అమర్చడం ద్వారా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) రంగానికి సాంకేతిక ప్రోత్సాహాన్ని అందించేందుకు పెట్రోలియం మరియు సహజ వాయు నియంత్రణ బోర్డు (పిఎన్‌జిఆర్బీ), ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఒక అవగాహన ఒప్పందం (ఎమ్‌ఒయు)పై సంతకాలు చేశాయి. ఈ చొరవ డిజిటల్ పర్యవేక్షణ, ట్యాంపర్ హెచ్చరికలు, లీక్ గుర్తింపు, రిమోట్ కార్యకలాపాలు, సైబర్ సెక్యూరిటీ భద్రతల వంటి అధునాతన ఫీచర్లతో కూడిన కొత్త తరం గ్యాస్ మీటరింగ్‌ను తీసుకు వస్తుందని, తద్వారా పిఎన్జీ వ్యవస్థను మరింత సమర్థవంతం, పారదర్శకం, సురక్షితంగా మారుస్తుందని భావిస్తు న్నారు. ఈ చొరవ వల్ల తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాల భాగస్వాములకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తు న్నారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియె న్సీ మాజీ డైరెక్టర్ జనరల్ అజయ్ మాథుర్ పిఎన్‌జిఆర్బీ- ఈఈఎస్ఎల్ భాగస్వా మ్యాన్ని స్వాగతించారు. వినియోగ దారుల కేంద్రీకృత, సాంకేతి కత ఆధారిత, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే సిజిడి పర్యావరణ వ్యవస్థ దిశగా ఇది సకాలంలో తీసుకున్న ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన నొక్కి చెప్పారు.

స్మార్ట్ పీఎన్‌జీ మీటరింగ్ అనేది ఇంధన సామర్థ్యం, పారదర్శ కతకు మాత్రమే కాకుండా ఇంధన భద్రత, సైబర్ భద్రతకు కూడా దోహదపడు తుందని పేర్కొంటూ, ఈ చొరవకు గాను పీఎన్‌జీఆర్‌బీ కార్యదర్శి అంజన్ కుమార్ మిశ్రా, ఈఈఎస్ఎల్ సీఈఓ అఖిలేష్ కుమార్ దీక్షిత్‌లను ఆయన అభినందించారు. పిఎన్‌జిఆర్బీ నియంత్రణ మార్గదర్శకత్వం, ప్రామాణీకరణ, అనుగుణ్యత అంచనా, ధృవీకరణ, వాటాదారుల సమన్వయాన్ని సులభతరం చేస్తుందని తెలిపారు. అయితే ఈఈఎస్ఎల్ డిమాండ్ సమీకరణ, సాంకేతిక అంచనా, సేకరణ వ్యూహాలు మరియు అమలుకు మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. స్మార్ట్ యుటిలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఈఈఎస్ఎల్‌కు ఉన్న అనుభవం ఈ కార్యక్రమానికి ఒక ముఖ్యమైన పునాదిని అందిస్తుందని సీఈఓ అఖిలేష్ కుమార్ దీక్షిత్ అన్నారు. తమ కంపెనీ ఇప్పటికే పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 44.5 లక్షలకు పైగా స్మార్ట్ విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేసి, నిర్వహిస్తోందన్నారు. ఇది సాంకేతికత ఆధారిత యుటిలిటీ పరివర్తన కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేయగల తన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోందని ఆయన వెల్లడించారు.



## అసెంబ్లీలో దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్‌హాల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావు పేరుతో పార్లమెంట్ తరహాలో అసెంబ్లీలో సెంట్రల్ హాల్‌ను ఏర్పాటు చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి 'దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్'ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. తర్వాత డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఛాంబర్లను ప్రారంభించారు.

## పోలీసులపై కెటిఆర్ చేయిచేసుకున్నట్లు కనిపించింది : మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** బీఆర్ఎస్ సభ్యులు, పోలీసుల మధ్య వాగ్వాదంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పోలీసులపై ఎన్నడు ఇలాంటి ఘటనలు జరగలేదనన్న మంత్రి శ్రీధర్ బాబు, పోలీస్ సిబ్బందిని గొంతు పిసుకుతున్నట్లు కనిపించిందని తెలిపారు. సీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి పోలీసులపై దాడి చేశారని, ఓ శాసనసభ్యుడు యూనిఫామ్‌లో ఉన్న పోలీస్ కాలర్ పట్టుకున్నారని ఆరోపించారు. సోమవారం సాయంత్రం ఆయన సిఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పోలీసులపై దాడి చేయడాన్ని మీడియా ఛానళ్లలో స్పష్టంగా కనిపించిందని, పోలీసులపై కేటీఆర్ చేయి చేసుకున్నట్లు కనబడుతోందని వెల్లడించారు. పోలీసులపై దాడి చేస్తే అధికారంలోకి వస్తామని తామెప్పుడూ అనుకోలేదని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు హుందాగా ప్రవర్తించాలని హితువు పలికారు. బీఆర్ఎస్ సభ్యుల తీరు చాలా దారుణంగా ఉందన్న మంత్రి బ్యాడ్జీలు తీసుకురాకూడదని గత బీఆర్ఎస్ ప్రభుత్వమే రూల్స్ రూపొందించిందని, టీషర్టుపై నినాదాలు ఉంటే అనుమతించకూడదని నిబంధన ఉందని గుర్తు చేశారు.

## ఘనంగా భారత్ జోడో ఐదో వార్షికోత్సవం

**హైదరాబాద్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర బోయ కమ్యూనిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బోయ నాగేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర 5వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, మున్నూరుకాపు కోఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అల్లం భాస్కర్, టిపిసిసి జనరల్ సెక్రటరీలు లక్ష్మణ్ యాదవ్, శ్రంభుల శ్రీకాంత్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిరెడ్డి శివ చరణ్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షులు, పిసిసి కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్రం నుంచి భారతీయుడు యాత్రలో పాల్గొన్న బెల్లయ్య నాయక్ , కేతూరి వెంకటేష్, కార్పొరేషన్ చైర్మన్ ను, వైస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు భారత్ జోడో యాత్ర అందించిన ఐక్యత, శాంతి, సామాజిక సామరస్య సందేశాన్ని గుర్తు చేసుకున్నారు.



## దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

### 12 మంది మృతి, మరికొందరికి తీవ్రగాయాలు

**బీరూట్, సెప్టెంబరు 7:** దక్షిణ లెబనాన్‌పై మరోసారి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. క్ఫార్ రౌమ్మానే ప్రాంతంలో జరిగిన రెండు వేర్వేరు దాడుల్లో ఈ మరణాలు సంభవించాయి. మరోవైపు ఈ దాడుల్లో ఒక పారామెడిక్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్ సైన్యం మాత్రం దక్షిణ లెబనాన్‌లోని హిజ్బొల్లాకు చెందిన మౌలిక వసతులపై, ఆయుధాలను తరలిస్తున్న పలువురు ఉగ్రవాదులపై దాడులు చేసినట్లు తెలిపింది. తమ సైనికులపై ఆక్రమిత ప్రాంతం నుంచి డ్రోన్ దాడి జరిగిన నేపథ్యంలో ప్రతీకార చర్యగా ఈ దాడులు చేపట్టినట్లు పేర్కొంది. గత మూడు రోజుల్లో దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 27 మంది మరణించినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దాడుల తీవ్రత పెరుగుతుండటంపై లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవున్ ఆందోళన వ్యక్తం చేశారు.

## కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో ప్రమాదం

### నలుగురు కార్మికులకు తీవ్రగాయాలు

**మందమర్రి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మందమర్రి డివిజన్ పరిధిలోని కాసిపేట టూ ఇంక్లైన్ గనిలో సోమవారం మిడిల్ షిఫ్ట్ లో మిస్ ఫైర్ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. 18 ఎక్స్ 23 లెవెల్ నార్త్ లో మ్యాన్ హోల్ కోసం బ్లాస్టింగ్ జరుపుతున్న సందర్భంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు కార్మికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిలో కోల్ కట్టర్ రమేష్, రాజ్ కుమార్, సపోర్ట్ మెన్ క్రాంతి, శ్రీనివాస్ గాయపడినట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం రమేష్ కు కరీంనగర్ కు తరలించినట్లు మిగిలిన ముగ్గురికి బి జోన్ ఏరియా ఆసుపత్రిలో చికిత్సను అందిస్తున్నారు.

**గాయపడిన కార్మికులను పరామర్శించిన హెచ్ఎంఎస్ నాయకులు**

సంఘటన సమాచారం తెలుసుకున్న కాసిపేట టూ ఇంక్లైన్ హెచ్ఎంఎస్ ఫిట్ సెక్రటరీ భూక్యా పరశురాం, అసిస్టెంట్ బిట్స్ సెక్రటరీ శశికిరణ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి సంఘటన గురించి తెలుసుకోవడం జరిగింది. గాయపడిన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని తెలపడం జరిగింది.

**యాజమాన్యం ఒత్తిడి వల్లే ఈ ప్రమాదం**

యాజమాన్యం ఒత్తిడి వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. నాసిరకమైన పేలుడు మందు సప్లై చేయడంవల్ల ప్రమాదానికి ప్రధాన కారణమని కార్మికులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం కూడా కార్మికులకు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. కార్మికుల భద్రతను యాజమాన్యం పట్టించుకోవడంలేదని చెప్పడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని కార్మికులు అంటున్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ , కార్మికులను భయభ్రాంతులను గురి చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నట్లు కార్మిక వర్గాలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

# ప్రజాస్వామ్యం ముసుగులో కాంగ్రెస్ నిరంకుశ పాలన

### విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టి.. బారికేడ్ల వెనుక దాక్కుంటారా!

### 22ఎ భూదందాపై విచారణ జరిపేదాకా

### బిజెపి పోరాటం ఆగదు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన అందిస్తామని గొప్పలు చెప్పుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ప్రజా సమస్యలపై గొంతెత్తితే అరెస్టులు, ప్రశ్నిస్తే నిర్బంధాలు, నిరసన తెలిపితే లాఠీలతో సమాధానం చెబుతుందని, ఇదేనా కాంగ్రెస్ చెప్పిన ప్రజాపాలన? ఇదేనా రాహుల్ గాంధీ పదేపదే మాట్లాడే ప్రజాస్వామ్యం? అంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన రూ.15 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వివాదాస్పద 22ఏ జాబితాలో చేర్చిన అమాయక ప్రజల ప్రైవేటు భూములకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ వైపు శాంతియుతంగా వెళ్తున్న బిజెపి నాయకులు, కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల గొంతుకగా నిలబడేందుకు బిజెపి తరఫున ఉద్యమబాట పట్టిన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుని అసెంబ్లీ వద్ద బలవంతంగా లాక్కెళ్లి అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. పార్టీ నాయకులు, బిజెవైఎం కార్యకర్తలను ఎక్కడికక్కడ నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరుగుతున్న అసహనానికి, అభద్రతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వానికి ఇంత భయమెందుకు? విద్యార్థుల తరఫున ప్రశ్నిస్తే భయమా?.. 22ఏ భూముల గురించి నిలదీస్తే భయమా?.. ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీ వైపు వస్తేనే ప్రభుత్వానికి ఎందుకంత ఉలికిపాటు?సభ లోపల బిజెపి ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా అడ్డుకోవడం.. సభ బయట ప్రజల తరఫున గొంతెత్తుతున్న బిజెపి నాయకులను పోలీసులతో అరెస్టు చేయించడం.. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు. పక్కా నియంతృత్వం... ధర్నాచౌక్‌లో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వరన్నారు. నిర్బంధాలకు వెనక్కి తగ్గేది లేదు. లాఠీలకు తలవంచేది లేదు. విద్యార్థులకు న్యాయం జరిగేదాకా.. 22ఏ బాధితులకు న్యాయం జరిగేదాకా.. ప్రజల పక్షాన బిజెపి పోరాటం ఆగదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని ప్రయత్నిస్తే.. అంతకంటే బలంగా ప్రజల గొంతుకై నిలబడతామన్నారు.

# 4 రాష్ట్రాలు, 5 అసెంబ్లీ, ఒక లోక్‌సభ స్థానానికి ఉపఎన్నికలు

### నోటిఫికేషన్ విడుదలచేసిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశవ్యాప్తంగా ఆరు స్థానాలకు జరిగే ఉప ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు, ఒక లోక్‌సభ స్థానానికి అక్టోబర్ 6న పోలింగ్ జరగనుండగా అక్టోబర్ 9న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీల రాజీనామాల కారణంగా ఈ స్థానాలన్నీ ఖాళీ అయ్యాయి. తమిళనాడులోని మదురాంతకం,ధారపురం పుదుచ్చేరిలోని తట్టంచవాడి, పశ్చిమబెంగాల్‌లోని రాజ్‌నగర్,నందిగ్రామ్ ,అస్సాంలోని నాగాంవ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఉప ఎన్నికల పూర్తి షెడ్యూల్ ఈనెల 9వ తేదీ నోటిఫికేషన్ విడుదలవుతుంది. నామినేషన్ల స్వీకరణకు చివరి ఈనెల 16వ తేదీ చివరిరోజు. 17వ తేదీ నామినేషన్ పత్రాల పరిశీలన, ఉపసంహరించుకోవడానికి 19వ తేదీ చివరి రోజు గా నిర్ణయించారు. పోలింగ్ అక్టోబరు 6న జరుగుతుంది. ఓట్లలెక్కింపు అదేనెల తొమ్మిదో తేదీ జరుగుతుంది, మొత్తం ఎన్నికల ప్రక్రియ 11వ తేదీతో పూర్తవుతుంది. ప్రజాప్రతినిధుల రాజీనామాల కారణంగా ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. నాగావ్ లోక్‌సభ స్థానం నుంచి పార్లమెంట్ సభ్యుడు ప్రద్యుత్ బోర్దోలోయ్ రాజీనామా చేయడంతో అస్సాంలో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. మరో ఐదు అసెంబ్లీ స్థానాల నుంచి కూడా ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. తమిళనాడులోని మదురాంతకం స్థానం నుంచి ఎమ్మెల్యే మరగాతం కుమారవేల్, ధారపురం నుంచి పి. సత్యభామ రాజీనామా చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని రేజినగర్ నుంచి ఎమ్మెల్యే హుమాయున్ కబీర్, నందిగ్రామ్ నుంచి గుజరాత్ సీఎం సువేందు అధికారి రాజీనామా చేశారు. ఇది కాకుండా పుదుచ్చేరిలోని తట్టంచవాడి స్థానం నుంచి ఎమ్మెల్యే ఎన్. రంగస్వామి రాజీనామా చేశారు. దీంత ఉప ఎన్నిక అనివార్యమైంది.

# గుడిసెలు లేని తెలంగాణే లక్ష్యం

### కార్పొరేషన్లలోనూ 'ఇందిరమ్మ టవర్స్'

### దసరా నాటికి 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

### 20లోగా రెండో విడత మంజూరు

### నియోజకవర్గానికి 2,000 చొప్పున కేటాయింపు

### శాసనమండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నట్లుగానే పట్టణ ప్రాంతాల్లో నివసించే పేదల సొంతింటి కలను కూడా సాకారం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.. స్థలాల కొరతను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ తరహాలోనే నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని వెల్లడించారు. గుడిసె లేని తెలంగాణే లక్ష్యంరాష్ట్రంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి, గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు పొదుపు మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష వరకు అడ్వాన్స్ రుణం అందించేలా చర్యలు తీసుకుంటామని స్థాయిలో సహకారం అందడం లేదని పేర్కొన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు గ్రామీణ ప్రాంతాల్లో లక్షలు, రెండు లక్షల ఇళ్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణకు మాత్రం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు కలిసి తెలంగాణకు గృహాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్పందన రాలేదన్నారు.

**దసరా నాటికి 2 లక్షల ఇళ్లు పూర్తి..**

రాష్ట్రంలో తొలి విడతలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఇందులో 3,75,750 ఇళ్లకు కలెక్టర్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారని, 3,28,070 ఇళ్లు గ్రౌండ్ అయినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు తెలిపారు.కేంద్రం నుంచి ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి ఆశించిన 1,97,537 ఇళ్లు పూర్తయ్యాయని, దసరా నాటికి 2 లక్షల ఇళ్లను పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ నెల 20లోగా రెండో విడత ఇళ్ల మంజూరు చేసి నియోజకవర్గానికి 2,000 చొప్పున 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు.



త్వరలో రాయితీపై స్టీల్‌పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు రూ.230కే సిమెంట్ బస్తాలను రాయితీపై సరఫరా చేస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో పరిశ్రమల శాఖ మంత్రితో కలిసి స్టీల్ పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించి, రాయితీపై స్టీల్ అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అసంపూర్తి 2 బీహెచ్‌కే ఇళ్లకు పూర్తిగత ప్రభుత్వ హయాంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన అసంపూర్తి 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఆయా కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులను కూడా కల్పిస్తున్నామని పేదలకు ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు.. అది ఆత్మగౌరవానికి ప్రతీక. గుడిసె లేని తెలంగాణను నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# 22ఎపై చర్చ కోసం సభను స్తంభింపచేసిన బిజెపి

### బిఎసిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న స్పీకర్

### వందేమాతరం పూర్తి చరణాలను ఆలపించిన సభ్యులు

### వాడివేడిగా ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు వాడివేడి వాతావరణం నడుమ ప్రారంభమయ్యాయి. సభ ఆరంభంలో జాతీయ గేయం వందేమాతరం పూర్తి 6 చరణాలను సభ్యులందరూ భక్తిశ్రద్ధలతో ఆలపించారు. అనంతరం స్పీకర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సభా ప్రాంగణంలోకి ఎవరూ ప్లకార్డులు, నిరసన పత్రాలు తీసుకురావడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపక్ష సభ్యులు ఎవరైనా ప్లకార్డులు తెస్తే, వాటిని వెంటనే మార్షల్స్‌కు అప్పగించాలని సూచించారు. సభ సమగ్రతను, మర్యాదను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల వ్యవహారంపై వాయిదా తీర్మానం ఇచ్చిన బిజెపి పక్షం సభలో ప్రశ్నోత్తరాల సమయం కంటే ముందే చర్చించాలని పట్టుబట్టింది. వెల్ కూర్చొని బిజెపి సభ్యులు ప్లకార్డులను ప్రదర్శించారు. చాలా సేపు సభను స్తంభింప చేయడంతో సభను స్పీకర్ వాయిదా వేయాల్సి వచ్చింది. మధ్యాహ్నం తర్వాత సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ బిజెపి సభ్యులు వెల్‌లో కింద కూర్చొని 22ఏ భూముల అంశంపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. ఉదయం కూడా ఇదే తరహాలో నినాదాలు చేయడంతో స్పీకర్ కీలక ప్రకటన చేశారు. శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బిఏసి) సమావేశంలో చర్చించిన తర్వాతే 22ఏ అంశంపై సభలో ఏ విధంగా చర్చ చేపట్టాలనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. నియమావళికి లోబడి ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలు ఇస్తూనే... సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పీకర్ స్పష్టం చేశారు. సాయంత్రం 22ఏపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వనందుకు నిరసనగా బిజెపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

# గుర్తింపు సంఘాల ఎన్నికల తర్వాతే ఆర్టీసి విలీనం

### శాసనమండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం అనేది ఇంకా కార్యాచరణలోకి రాలేదని గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు జరిపిన తర్వాతే కార్యాచరణ ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన మంత్రి ఆర్టీసీతో ప్రభుత్వం చర్చల్లో గుర్తింపు పొందిన కార్మిక సంఘం కోసం ఎన్నికలు నిర్వహించడం, ప్రభుత్వంలో విలీనం చేసి 11 శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆర్టీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కార్మిక శాఖ ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు. గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందదని ఆర్టీసీ జేఏసీతో జరిగిన చర్చల అంశాల నుంచి ప్రభుత్వం ఎక్కడా పక్కకు వెళ్లడం లేదని ఆర్టీసీ విషయంలో చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన విలీనంతో అనేక సమస్యలు వచ్చాయని అలాంటి ఇబ్బందులు ఇక్కడ ఉండొద్దనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకు వెళ్లొందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలు అందరికీ తెలిసిందేనని ..2017 -2024 వరకు 13 వేల మంది రిటైర్డ్ అయ్యారు. వారికి రూ. 1152 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై ఎలా అప్పుల భారం మోపిందో ఆర్టీసీ సంస్థపై కూడా అలాగే అప్పుల్లో ముంచిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి, సంస్థకు పూర్తి కన్సర్న్ ఉందన్నారు. ఆర్థిక వెసులుబాటును బట్టి చెల్లింపులు చేస్తున్నామన్నారు. మేము అధికారంలోకి వచ్చాక అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని ఆర్టీసీ కార్మికుడు మరణిస్తే రూ.కోటి వరకు ఇచ్చేలా ఇన్సూరెన్స్ ఇస్తున్నామన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వానికి ఆర్టీసీ స్థలాలు ఇచ్చామని అవసరం అయితే ఇంకా కూడా ఇస్తాం అన్నారు. గతంలో ఆర్టీసీ కోసం ప్రభుత్వం తమకు స్థలాలు కేటాయించిందని ఇప్పుడు అవసరం మేరకు ఆర్టీసీ ఇస్తోందని ఇది ప్రభుత్వంతో ఆర్టీసీకి ఉన్న సమన్వయం అన్నారు. పేదల ఇళ్ల కోసం స్థలాలు ఇస్తే నేరం చేసినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రయాణికులకు సేవలు, కార్మికుల సంక్షేమం విషయంలో మా ప్రయత్నం కొనసాగుతోందని దీన్ని ప్రశంసించకపోయినా పర్వాలేదు కానీ విమర్శించి ఆర్టీసీ కార్మికుల నైతికతను దెబ్బతీయవద్దన్నారు.



**విలీనం ఎప్పుడో స్పష్టం చేయాలి:**

**మండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం శాసనమండలిలో ఆర్టీసీ విలీనంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని గతంలో ఇచ్చిన హామీ మేరకు చర్యలు ఎందుకు వేగంగా ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. విలీన ప్రక్రియలో జాప్యం కార్మికుల్లో అనిశ్చితికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీని కేవలం రవాణా సంస్థగా కాకుండా ప్రజా సేవా సంస్థగా పరిగణించి దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సంస్థను ఆర్థికంగా పటిష్టం చేయాలని ఆయన కోరారు.



## ముంబై గణపతి ఉత్సవానికి రూ.703.27 కోట్ల బీమా

**ముంబయి, సెప్టెంబరు 7:** ముంబైలోని జీఎస్‌బీ సేవా మండల్ రానున్న గణపతి ఉత్సవం కోసం ఏకంగా రూ.703.27 కోట్ల బీమా కవరేజీ తీసుకుంది. గత ఏడాది రూ.474 కోట్ల బీమా కవరేజీ తీసుకోగా, ఈసారి దానిని భారీగా పెంచినట్లు నిర్వాహకులు తెలిపారు.ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవంలో మహాగణపతి విగ్రహాన్ని 66 కిలోలకు పైగా బంగారం, 335 కిలోల వెండి ఆభరణాలతో అలంకరించనున్నట్లు వెల్లడించారు.10 రోజుల గణపతి ఉత్సవాలు ఈనెల 14న ప్రారంభం కానున్నాయి. ముంబైలో అత్యంత సంపన్న గణేష్ మండళ్లలో ఒకటిగా పేరున్న జీఎస్‌బీ సేవా మండల్ కింగ్స్ సర్కిల్‌లో వేడుకలను నిర్వహిస్తుంది. ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు.ఈ ఏడాది సెప్టెంబర్ 14 నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు 72వ గణేశోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మండల్ తెలిపింది. విగ్రహం తొలి దర్శనాన్ని సెప్టెంబర్ 12 రాత్రి 8 గంటలకు జరిగే 'విరాట్ దర్శన్' కార్యక్రమంలో భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ఏడాది గణేశ ఉత్సవం కోసం రూ.703.27 కోట్ల బీమా కవరేజీ తీసుకున్నాం. బాధ్యతాయుతమైన మండల్‌గా ప్రతి భక్తుడి భద్రత, రక్షణను నిర్ధారించడం మా బాధ్యత" అని మండల్ ప్రతినిధి అమిత్ పై తెలిపారు.

## గణేశ ఉత్సవాలపై పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

### 14న వేడుకలు, 25న తుది నిమజ్జనం

### ఎక్కడా పొరపాట్లకు తావుండకూడదు

### విడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అందరు ఎస్‌హెచ్‌ఓలకు డిజిపి ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీన రాష్ట్రంలో మొదలుకానున్న గణేష్ వేడుకలకు ఏర్పాట్లు పక్కాగా వుండాలని, ఎ క్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని డిజిపి ఆనంద్ ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా బందోబస్తు వుండాలని, ఈ నెల 25వ తేదీన జరి గే తుది నిమజ్జనం వరకు అంతా సవ్యంగా వుండాలని ఆయన తెలిపారు. సోమవారం నాడు గణేష్ ఏర్పాట్లపై డిజిపి ఆనంద్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలతో పాటు ఇతర అధికారులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. గణేష్ పండగ రాష్ట్రంలో ముఖ్య మైనదని ఆయన తెలిపారు. ఇందుకోసం మండపాల ఏర్పాటు మొదలుకొని, విగ్రహాల ప్రతిష్ఠాపన వరకు అంతా సవ్యంగా సాగాలని ఆయన ఆ దేశించారు. దీంతో పాటు వాహనాల ఏర్పాటు సరిగ్గా వుండాలని, అన్నింటికి జియో ట్యాగింగ్ వుండాలని ఆయన తెలిపారు. మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని డిసిపిలు, సిపిలు వీటిని సందర్శించాలని డిజిపి ఆనంద్ ఆదేశించారు. మండపాల వద్ద విద్యు త్ సరఫరాతో పాటు ట్రాఫిక్ సవ్యంగా వుండేలా చూడాలని ఆయన కోరారు. దీంతో పాటు అగ్నిమాపక విభాగ సిబ్బందితో సమన్వయం చేసు కోవాలని ఆయ న కోరారు. సిసి కెమెరాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, మండపాల వద్ద క్యూ లైన్ పద్ధతి వుండేలా జాగ్రత్త వహించాలని ఆ యన ఆదేశించారు. నిమజ్జనం కోసం ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని, ఏ మార్గంలో విగ్రహాలు వెళతాయనే దానిపై ముందుగా స్పష్టత వుండాలని డిజిపి తెలిపారు. పేలుడు పదార్థాల విభాగం సిబ్బందిచేత మండపాల వద్ద తనిఖీలు నిర్వహించాలని డిజిపి ఆదేశించారు. జియో ట్యాగింగ్ వివరాలపు టిజి కాప్ ప్లాట్‌ఫాంలో అప్‌లోడ్ చేయాలని డిజిపి కోరారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి ఉత్సవ కమిటీలు, శాంతి కమిటీలతో సమావేశాలు నిర్వహించి సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. సోషల్ మీడియాపై నిఘా వుంచాలని, శాంతి భద్రతల కు విఘాతం కలిగించే వారిపై కఠినం గా వుండాలని డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో టెక్నికల్ సర్వీస్ డిజి శ్రీనివాసరావు, నిఘా వి భాగం ఐజి కార్తికేయ, మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సినీ నిర్మాతల మండలి అధ్యక్షుడిగా సి.కల్యాణ్

### కోర్టులో ఉన్నందున సీల్డ్ కవర్లో ప్రధాన కార్యదర్శి

### ఎన్నికల్లో మన ప్యానెల్ ఘన విజయం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** చలన చిత్ర నిర్మాతల మండలి (టిఎఫ్‌పిసి) 2026-28 ద్వైవార్షిక ఎన్నికల్లో మన ప్యానెల్ తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. సాధారణ ఎన్నికల వాతావరణాన్ని తలపించిన ఈ పోరులో ప్రోగ్రెసివ్ ప్యానెల్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, తుది ఫలితాల్లో మాత్రం మెజారిటీ స్థానాలను సొంతం చేసుకుని మన ప్యానెల్ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 1,168 మంది ఓటర్లలో 643 మంది నిర్మాతలు ఓటింగ్‌లో పాల్గొని తమ తీర్పును ఇచ్చారు. ఇప్పటికే సంస్థ అధ్యక్షుడిగా నిర్మాత సి. కల్యాణ్ ఏకగ్రీవంగా ఎంపిక కాగా, తాజాగా వెలువడిన ఓట్ల లెక్కింపులోనూ ఆయన వర్గానికే ఓటర్లు జైకొట్టారు. కాగా మండలిలోని ప్రధాన పదవులకు జరిగిన పోటీలో ఫలితాలు ఆసక్తికరంగా నిలిచాయి. ఇద్దరు వైస్ ప్రెసిడెంట్లలో ఒకరు మన ప్యానెల్ అభ్యర్థి వడ్లపట్ల మోహన్ కాగా, మరొక స్థానాన్ని ప్రోగ్రెసివ్ ప్యానెల్ తరఫున దామోదర్ ప్రసాద్ దక్కించుకున్నారు. చదలవాడ శ్రీనివాసరావు భారీ ఓట్ల తేడాతో ట్రెజరర్‌గా ఘనవిజయం సాధించారు. రెండు జాయింట్ సెక్రటరీ స్థానాలనూ మన ప్యానెల్ అభ్యర్థులు అమ్మిరాజు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ కైవసం చేసుకున్నారు. ఇక ఎగ్జిక్యూటివ్ కమిటీలోని 15 స్థానాలకు గానూ 12 స్థానాలు మన ప్యానెల్‌ఖ ఖాతాలో చేరాయి. పద్మిని, ఏషియన్ సునీల్, మోహన్ గౌడ్, శివలెంక కృష్ణప్రసాద్, డీవీవీ దానయ్య, వంశీ నందిపాటి, పల్లి కేశవరావు, శ్రీనివాసరావు, పుల్లారావు, బాపిరాజు, ఆర్కే గౌడ్, నయీం ఎన్నికయ్యారు. ప్రోగ్రెసివ్ ప్యానెల్ నుంచి మైత్రీ రవిశంకర్, నిరంజన్ రెడ్డి, డీఎస్ రావు విజయం సాధించారు. ప్రస్తుతం ప్రధాన కార్యదర్శి పదవికి సంబంధించిన వివాదం న్యాయస్థానం పరిధిలో ఉండటంతో, ఆ ఫలితాన్ని ఎన్నికల అధికారి దుర్గాప్రసాద్ సీల్డ్ కవర్‌లో న్యాయమూర్తికి నివేదించనున్నారు. ఈ నెల 8న కోర్టు సమక్షంలో దీనిపై క్లారిటీ రానుంది. విజయం అనంతరం అధ్యక్షుడు కల్యాణ్ మాట్లాడుతూ దాదాపు 95 శాతం మెజారిటీని కట్టబెట్టి తమపై భారం మోపిన ప్రతి నిర్మాత సంక్షేమానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సొంత పెట్టుబడులతో చిత్రాలు తీసి, విడుదల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న చిన్న నిర్మాతల సమస్యలను తీర్చడానికే తమ తొలి ప్రాధాన్యమని ప్రకటించారు.

